W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక






ఖమ్మం

19-9-2025

భద్రాద్రి కొత్తగూడెం

## సత్తుపల్లి అభివృద్ధికి కృషి చేస్తా: తుమ్మల



పట్టణ ప్రజల వినోదానికి, వన్యప్రాణుల రక్షణకు సత్తుపల్లి వేంసూరు రోడ్ ప్రాంతంలో నిర్మించిన నీలాద్రి అర్బన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు.

03

# కేటీఆర్.. నువ్వొక బచ్చాగాడివి



### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్

**నా గెలుపును ఆపడానికి మీ నాయన వల్లే కాలేదు.. నీ వల్ల అవుద్దా?**

- వచ్చే ఎన్నికల వరకు ఇండియాలో ఉంటారా .. సంచి సర్దుకుని విదేశాలకు చెక్కుతవా?
- తల కిందులగా తపస్సు చేసినా మీకు లోక్‌సభ ఎన్నికల సీట్లే వస్తాయ్.. జీరో
- దమ్ముంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్

పాలేరు, మహా

09

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'పాలేరులో నా గెలుపును ఆపడానికి మీ నాయన మూడు సార్లు ముక్కు నేలకు రాసిన.. ఆపలేకపోయాడు. నియోజకవర్గానికి వచ్చి ఏం చేయలేకపోయాడు. ఆయన వల్లే కాలేదు.. నీ వల్ల అవుద్దా.. నువ్వు ఒక బచ్చాగాడివి' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌పై విరుచుకపడ్డారు. నేటి పేదోడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెస్తుంటే.. కొంతమంది విషం కక్కుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పాముకు కోరల్లో విషం ఉంటే, కొందరి నాయకులకు ఒళ్ళంతా విషం ఉంటుందని విమర్శించారు.

### కేటీఆర్ మీద బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తాం

మూడున్నర సంవత్సరాల తర్వాత జరిగే ఎన్నికల గురించి ట్విట్టర్ టిల్లు మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 'మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విజన్ గురించి నేను మాట్లాడను.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచి చూపించు' అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.



09

## ఆ బచ్చాగాడితో చేసిన స్నేహం మరిచావా

### పొంగులేటికి వద్దిరాజు కౌంటర్

కేటీఆర్ బచ్చాగాడని ట్విట్టర్ టిల్లు అంటూ మంత్రి పొంగులేటి చేసిన విమర్శలపై రాజ్యసభ సభ్యులు వద్దిరాజు గట్టి కౌంటర్ ఇచ్చారు ఆ బచ్చాగాడితో స్నేహం చేసిన విషయం మరిచావా అంటూ ఫైర్ అయ్యారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి బచ్చాగాడు అని చేసిన వ్యాఖ్యలను ఎంపీ రవిచంద్ర ఖండించారు.



02

## వ్యవసాయ కూలీల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీల ఆర్థికాభివృద్ధి కోసమే నాడు కేంద్రంలోని ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించిందని పినపాక నియోజ కవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాల యంలో జరిగిన ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

## కూలీలకు పనిముట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం




**మణుగూరు, మహా :** గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీల ఆర్థికాభివృద్ధి కోసమే నాడు కేంద్రంలోని ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభించిందని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కూలీలు వ్యవసాయం పనులు లేని సమయంలో ఉపాధి పొందేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమైందన్నారూ. ఈ పథకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దాదాపు 500 గ్రూపులకు గాను 3,500 పనిముట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని పాయం స్పష్టం చేశారు. తాజాగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకానికి మరిన్నీ నిధులు కేటాయించి, పేదలకు ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తోందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సంక్షేమ పాలనకు కట్టుబడి ఉంటుందన్నారు. పేదల అభ్యున్నతి మా పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిఓ పల్నాటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ గోపి, నాయకులు పీరినాకి నవీన్, కూచిపూడి బాబు, శివ సైదులు, రహీం పాష, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ

**మణుగూరు, మహా :** ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని స్పష్టమవుతోంది. దీనికి నిదర్శనంగానే భద్రాద్రి కొత్తగూడెం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించగా, టీ–హబ్ ద్వారా రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. ఉద్యోగులు తగిన ఆహార నియమాలు పాటించాలని, ప్రతిరోజూ వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ అద్దంకి నరేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలని కాంక్షిస్తోందన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిశాంత్ రావు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవన శైలి అనుసరిస్తే వ్యాధులను ముందుగానే నివారించుకోవచ్చని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఘనంగా పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, మహా:** ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బుధవారం మండలంలోని మంచి కంటి నగర్ హరిఫా అండ్ రోస్ని వృద్ధాశ్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరిఫా అండ్ రోస్ని వృద్ధాశ్రమంలో కేక్‌ను కట్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాలపైనే కాకుండా ప్రజల మనోభావాలపై కూడా ముద్ర వేసిన మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారులి. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కృష్ణకుమారి, మండల ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల సురేష్, ఉపాధ్యక్షులు గోపి గాంధీ, రాజేష్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చీమల శ్రీలత, యువ మోర్చా మండల అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, కార్యదర్శులు చుంచు పిచ్చయ్య, బ్రహ్మాచారి, ఉపేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# అశ్వాపురంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్



**అశ్వాపురం.మహా:** మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడు బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు సేవలు అందించారు. ముఖ్యంగా అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మహిళలకు ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. టీవీ వ్యాధిని గుర్తించడానికి పరీక్షలు చేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, యుక్త వయసులో ఉన్న బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి మోహన్ ఎండి, ఆయుర్వేద వైద్యురాలు అరుణ, సూపర్వైజర్ పుష్పవతి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వితరణ

**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణానికి చెందిన మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పలు వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరులో భగవాన్ శ్రీ రమణ మహర్షి అందులు, వికలాంగులు, అనధ బాలల సేవ ఆశ్రమానికి సుమారు 12000 విలువైన 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపకులు వెదుళ్ళ వీరబాబు మాట్లాడుతూ అభాగ్యులు, నిరాశ్రయులకు తమ సేవా సంస్థ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు సాయం అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు యోగేశ్వరచారి, అభిద్, సాయి, బేబీకృష్ణ, కల్పన, ఝాన్సీ, శైలజ, మమత, భాస్కర్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**జూలూరుపాడు, సెప్టెంబర్ 18, (మహా):** మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్ లేకపోవడం వలన మండల ప్రజలతోపాటు, పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఏ చిన్న పనికైనా కొత్తగూడెం, చంద్రుగొండ, సుజాతనగర్ తదితర ప్రాంతాలకు ప్రత్యేకంగా పోవలసి వస్తుందని, పనికట్టుకొని పోయిన పోయిన పని కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజల అవసరాలను గుర్తించి మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# సత్తుపల్లి అభివృద్ధికి కృషి చేస్తా: తుమ్మల

### అర్బన్ పార్క్ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తుమ్మల



**సత్తుపల్లి, మహా:** పట్టణ ప్రజల వినోదానికి, వన్యప్రాణుల రక్షణకు సత్తుపల్లి వేంసూరు రోడ్ ప్రాంతంలో నిర్మించిన నీలాద్రి అర్బన్ పార్క్ లో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో తుమ్మల మాట్లాడుతూ తనకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన సత్తుపల్లి పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు జలగం వెంగళరావు స్ఫూర్తితో రాజకీయ ప్రవేశం చేశానని అదే స్ఫూర్తితో గొంతులో ప్రాణం ఉన్నంతవరకు సత్తుపల్లి అభివృద్ధి మరువనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సత్తుపల్లికి గొప్ప ప్రతిష్ట ఉందని ఈ నియోజకవర్గంలో విధులు నిర్వహించే అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మెలగాలని సూచించారు. ఇప్పుడున్న అధికారం ప్రజలు ఇచ్చిన వరం అని, కొన్ని సందర్భాలలో అధికారం కోల్పోయినప్పటికీ తనకు ఉన్న రాజకీయ పరిచయాలతో సత్తుపల్లి అభివృద్ధికి ఇటువంటి లోటు రానివ్వనని మంత్రి తుమ్మల తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పులిగుండాల ప్రాజెక్టును ఎకోటూరిజంగా రూపొందించి విహారయాత్రకు అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులు తీసుకోవాలని ఆదేశించారు.

సత్తుపల్లి, కిష్టారం ప్రాంతాలకు సింగరేణి కాలుష్యం ప్రమాదకరంగా మారిందని, కాలుష్యంతో కిష్టారం గ్రామ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నామని రోడ్లపై బైఠాయించి నిరసనలు తెలిపారని అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి యాజమాన్యం బాధితులతో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యావరణం సమతుల్యాన్ని కాపాడడానికి నాటే మొక్కలలో మేలు జాతి మొక్కలను ఎంపిక చేయాలని నాటిన మొక్కలు జీవితకాలం ఉండేలా నాటే సమయంలోనే అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని మొక్కలు పెంచాలని సూచించారు. కరెంటు వైర్ల కింద మొక్కలు నాటడం చెట్టు ఎదిగే సమయానికి నరకడం వంటి చర్యలు మానుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు క్షీణింప చేసే జామరి మొక్కల పెంపకాన్ని నిలిపివేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భీమా నాయక్ (ఐ.ఎఫ్.ఎస్), సిద్ధార్థ విక్రమ్ సింగ్ (ఐ.ఎఫ్.ఎస్), వాడపల్లి మంజుల (డి.ఎఫ్.ఓ) స్నేహలత(ఎఫ్.ఆర్.ఓ) సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, రాజకీయ ప్రముఖులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





## భట్టి విక్రమార్కకి అభినందనలు

**బోనకల్ మహా:** బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామంలో ఈరోజు నూతనంగా 6.3 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగినది కావున ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ హెల్పర్ తగరం రమేష్ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు





## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన గోపి గౌడ్

**తల్లాడ, సెప్టెంబర్, 18, (మహా):** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు, జిల్లా గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ కలిశారు. గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్ప గుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గోపి గౌడ్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రామాలయంలో స్వచ్ఛభారత్

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి రామాలయం లో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి బీజేపీ మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారి పుట్టిన రోజు సందర్భంగా పక్షం రోజుల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆలయ పరిసరాలలో చెత్త చెదారం ఊడవడం మొక్కలు పీకి చెత్తఎత్తి ఎత్తి శుభ్రపరచడం చేశారు. బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి హాథిరామ్ నాయక్ బీజేపీ సీనియర్ నాయకులు దరావత్ దారవ్ సింగ్ మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ బీసీ మోర్చ అధ్యక్షుడు జామాలాల్ తదితరులు పాల్గొన్నారు

# శంకుస్థాపన చేశారు.. నిర్మాణం మరిచారు

## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఎప్పుడు..?

- నిధులు మంజూరైన అందుకు సాగాని పనులు
- నిర్మాణ స్థలంలో ప్రైవేట్ వాహనాల పార్కింగ్
- కాళీ ప్రదేశంలో చెత్తాచెదారం
- పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్ శాఖ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు ఆదాయం పెంచేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా పట్టణ పరిధిలోని సెవెన్ హిల్స్ రోడ్డు నందు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు బీఆర్ఎస్ పాలక ప్రభుత్వం హాయంలో పట్టణ ప్రగతి డి ఎం ఎఫ్ విధుల కింద 150.00 లక్షలు కేటాయించడం జరిగింది. నిర్మాణ పనులకు 2023 సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీన అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. కానీ నేటి వరకు పనులు ప్రారంభం కాకపోగా శంకుస్థాపనకే పరిమితి అయినట్లుగా పలువురు విమర్శిస్తున్నారు. ఖాళీ స్థలంలో కాంప్లెక్స్ పనులు ముందుకు కదలని కారణంగా స్థలంలో కొందరు ప్రైవేట్ వాహనాలను పార్కింగ్ చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఈ స్థలంలో ఇసుక కంకర డంపింగ్ చేస్తున్నారు. చుట్టూ పిచ్చి మొక్కలతో పాటు చెత్తను వేయడం వల్ల మున్సిపల్ కాంప్లెక్స్ కాళీ స్థలం అధ్వానంగా కనిపిస్తుంది. మున్సిపల్ కాంప్లెక్స్ కొరకు పనులు మొదలు పెడితే పూర్తయిన తర్వాత వ్యాపారస్తులకు అద్దెకు ఇస్తే మున్సిపల్ కార్పొరేషన్ కు అధిక ఆదాయం రావడంతో పాటుగా పట్టణ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పలువురు సూచిస్తున్నారు.








తక్షణం మున్సిపల్ కార్పొరేషన్ శాఖ అధికారులు స్పందించి నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసి వ్యాపారస్తులకు కేటాయించే విధంగా చూసి ఆదాయం సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## మహిళలకు రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్ మొదలగు వృత్తి విద్య శిక్షణను పూర్తి చేసిన మహిళలకు గురువారం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.మధురవాణి పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని సూచించారు. కోఆర్డినేటర్ డి.శివ కుమార్, పద్మజా కోటి రెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సత్తుపల్లి లేడీస్ క్లబ్ సెక్రటరీ ఎన్.ఉషశ్రీ ప్రహ్లాద్, కొత్తగూడెం ఏరియా సేవ కో–ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, వై.అనిత, పాల్గొన్నారు.

## ఆర్టిపిషియల్ ఇంటిలిజన్సీ సాంకేతికత తో విద్యభోధన



**కారేపల్లి, మహా :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పరిజ్ఞానంతో విద్యాబోధన చేస్తున్నట్లు డీడీటీడబ్ల్యూ ఎన్.విజయలక్ష్మి, ఏసీఎంవో ఎల్.రాములు అన్నారు. ఏఐ తో విద్యభోధనలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీటీడబ్ల్యూ, ఏసీఎంవో లు మాట్లాడుతూ విద్య బోధనలో గిరిజన సంక్షేమ శాఖ నూతన ఒరవడిని తీసుకువస్తుందన్నారు. సులువైన బోధనకు ఏఐ వినియోగం, అవశ్యకతనువారు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బీ. ధర్మా, జీ. నాగరాజు, టీ. వెంకటరమణ, ఉపాధ్యాయులుఎం. బావు సింగ్, బీ. రాందాస్, భానుచందర్, రవి, సోమ్లా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన మెజిస్ట్రేట్



**మణుగూరు/అశ్వాపురం, మహా :** అశ్వాపురం మండల పరిధిలోని వృద్ధాశ్రమాన్ని మణుగూరు మండల లీగల్ ఎయిడ్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం వృద్ధాశ్రమాన్ని మణుగూరు ప్రథమ శ్రేణి జుడిషియల్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి కుటుంబ పరమైన కానీ ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకమ సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ , చిర్రా రవికుమార్ . లేడీ రిప్రజెంట్ సరస్వతి పాల్గొన్నారు.

## శిక్షణతో వృత్తి నైపుణ్యం మెరుగుపడుతుంది

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి ఎస్ అండ్ పిసి సెంటర్లో నాలుగు రోజుల పాటు సెక్యూరిటీ సిబ్బందికి జరిగిన ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు గురువారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఓటు జిఎం(సెక్యూరిటీ)జె.వేణుమాధవ్ పాల్గొని మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బందికి క్రమశిక్షణ అత్యంత ప్రధానమని ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ వలన డ్యూటీ జీవితంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో మేలుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టాలు, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కల్పించబడిందని తెలిపారు. ఈ శిక్షణ వలన రోడ్డు ప్రమాదాలు జరగకుండా మెయిన్ గేటు చెక్ పోస్ట్ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా విధులు నిర్వర్తించేందుకు సిబ్బందికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. అనంతరం



ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన అబ్దుల్ ఉబయ్యుల్లాహ్, డి.ప్రకాష్ లకు బహుమతులను అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసరాల సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ డి.నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవలాల్ సేన ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో సేవాలాల్ సేన మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో మండల నాయకుల సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శివనాయక్ మాట్లాడుతూ... మరో ఉద్యమానికి బంజారా యువత యువకులు సిద్ధం కావాలని బంజారా లంబాడీల నో ఎస్టీ జాబితా నుండి బదులుగా మరో జోన్ నెంబర్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలు దశాలవారీగా చేయాలని కోరుతున్నాము, అదేవిధంగా 25 తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కమిటీ నాయకులతో 22 మండల కమిటీ నాయకులతో ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ వస్తా ఉన్నారు కాబట్టి మండల కమిటీ నాయకులు గ్రామ కమిటీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము, ఆ రోజున భవిష్యత్తి కార్యాచరణం దశాల్వారీగా కార్యక్రమాలు సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ ప్రకటించబోతా ఉన్నడు, కాబట్టి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతా ఉన్నాం ఈ కార్యక్రమంలో, సేవాలాల్ సేన జిల్లా రైతు సేన అధ్యక్షుడు పాపావత్ రాందాస్ నాయక్, యువసేన నాయకులు జిల్లా నాయకులు రాము నాయక్, జగదాంబ దేవి సేవ సమితి నాయకులు ధరావతు కృష్ణ నాయక్, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అడవిలో వద్దు.. జనంలోకి రండి

### భద్రాద్రి జిల్లా పోలీసుల ఎదుట ఆరుగురు మావోయిస్టు సభ్యులు లొంగుబాటు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** నిషదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు సభ్యులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట లొంగి పోయారు. గతంలో లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకొని అనేకమంది నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో ఆరుగురు సభ్యులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ సరెండర్ పాలసికి అనుకూలంగా ఆపరేషన్ చేయూత ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. దీనిలో భాగంగా మావోయిస్టు కేంద్ర కమిటీ మహిళా సభ్యురాలు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపి ముందు లొంగిపోవడం జరిగిందన్నారు. పునరావాసంలో భాగంగా ఆమెకు తెలంగాణ ప్రభుత్వం తరుపున లొంగిపోయిన రోజునే 25 లక్షల రూపాయలు ఇచ్చినట్లుగా తెలిపారు. మావోయిస్ట్ పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని విజ్ఞప్తి చేస్తున్నట్లుగా చెప్పారు. ప్రభుత్వం పోలీసు శాఖ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసి ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యశాలలు, తాగునీరు, విద్యుత్తు సౌకర్యాలు ఇలా అనేక వసతులు కల్పించినట్లుగా పేర్కొన్నారు. ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీసు శాఖ విశేష కృషి చేస్తుందన్నారు. కొందరు ఆదివాసీలు భయంతో మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవని అన్నారు. కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. లొంగిపోయిన ఆరుగురు మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం నగదు రూ.1,50,000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తంను చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని ఎస్పీ తెలిపారు.

## 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మహా :** నేడు నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నేర్రకంటి హరీష్ అధ్యక్షతన జరిగిన ర్యాలీలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నానాటికి విద్యారంగా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో విద్యార్థులు సమస్యల ఊబిలో కూరుకుపోయారని, ప్రభుత్వం విద్యారంగం సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందని మండిపడ్డారు. తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్, డిగ్రీ ఫార్మసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శీలం ఉమేష్, బోడ వెంకట్, ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయి, ప్రవీణు, రాము పాల్గొన్నారు.

## ఉల్లాస్ లక్ష్యం నెరవేర్చాలి



**నేలకొండపల్లి, మహా:** నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ లక్ష్యం ను నెరవేర్చాలని మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. ఉల్లాస్ కేంద్రాలకు గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...15 ఏళ్ల కు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు. తొలి విడతలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. స్వశక్తి సంఘాల మహిళలు, ఉపాధి హామీ పథకం కూలీలు, ఐసీడీఎస్ లబ్దిదారులలో నిరక్షరాస్యుల గుర్తించాలని సూచించారు. రాయటం, చదవటం, చిన్న లెక్కలు చేయటం నేర్పించాలని అన్నారు. చదువు ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా ఉంటారని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లు కు ఇప్పటికే శిక్షణను అందించినట్లు తెలిపారు. మండలం నూరు శాతం అక్షరాస్యత మండలం గా జిల్లాలో ఆదర్శంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పుష్కర్, గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మహా :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన వారు గురువారం పార్టీలో చేరారు. అంతకు ముందు పార్టీ పిలుపు మేరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సర్పంచ్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు పార్టీ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరపల్లి జ్ఞానరత్నం. సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, అల్లి భూలక్ష్మి, కొండా హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెద్దినేని ఆశయ సాధనకు ఉద్యమించాలి

## పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 మహా:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి పెద్దినేని సత్యం ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మోటాపురం గ్రామంలో పెద్దినేని సత్యం 13వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పెద్దినేని సత్యం గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమించారన్నారు. ఎర్రజెండా పట్ల అత్యంత విశ్వాసం నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షులుగా పనిచేస్తూ గ్రామంలో అన్నదాతలకు, వ్యవసాయ కార్మికులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. గ్రామంలో భాగం వీరయ్య, ఇంటూరి రంగయ్య, చావా పట్టయ్య, భాగం నారాయణ స్ఫూర్తితో గ్రామంలో సిపిఎం పార్టీ విస్తరణ కోసం విశేషంగా కృషి చేశారన్నారు. అమరవీరులు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే పెద్దినేని సత్యంకి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కమ్యూనిస్టుల



త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని నేటి పాలకవర్గాలు మసిపూసి మారెడు కాయ చేస్తున్నారన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులుముతూ హిందువుల ముస్లింల కొట్లాటగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు. నాటి నైజాం దొరల దోపిడీకి, జమీందారులు, భూస్వాములు, పెత్తందారుల వెట్టిచాకిరి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో సాయుధ రైతాంగ పోరాటాన్ని సాగించి గ్రామ స్వరాజ్యాలను స్థాపించుకున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్ధ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బెల్లం లక్ష్మి, ఏలూరు రంగారావు, గుగులోతు వీరు నాయక్, ఇంటూరి అశోక్, ఏలూరు రామారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో వరుస చోరీలు

- పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు
- పెద్దమ్మతల్లి ఆలయంలో చోరీ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 18, (మహా):** మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు దొంగలు సవాలు విసురుతున్నారు. మండల పరిధిలోని నర్సాపురం, మాచినేని పేట గ్రామాలలో మంగళవారం రాత్రి దొంగలు తలుపులు బద్దలు కొట్టి డబ్బులు, నగలు కొట్టేసి రోజు గడవకముందే మరో దొంగ తారానికి తెర లేపారు. మండల పరిధి కొమ్ముగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం రాత్రి తాళాలు పగులగొట్టి అమ్మవారి నగలు, హుండీని లూటీ చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు గురువారం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేశారు. మండలంలో జరుగుతున్న వరుస సంఘటనలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి దొంగల ఆగడాలను అరికట్టాలని మండల ప్రజలు పోలీస్ శాఖను కోరుతున్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో గురువారం ఉపాధి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా శిక్షణ పూర్తి




చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. గత నెల రోజులుగా ఉచితంగా శిక్షణ ఇచ్చిన ఉన్నతి ఫౌండేషన్ నిర్వాహకుడు అభిషిక్త్ కి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.పూర్ణచందర్, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.అనిత కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతిలో పండించే పంటలను పరిశీలించిన ఏడిఏ విజయ్ చంద్ర

**చింతకాని, మహా:** చింతకాని మండలంలోని పాతర్ల పాడు గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో పండించే పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర గురువారం పరిశీలించారు. దీనిలో



భాగంగా బొర్రా శ్రీనివాసరావు వరి పంటను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించడం వలన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి ఎటువంటి హానికారం ఉండదని దీని ద్వారా పంటలను పండించడం వలన తక్కువ ఖర్చు మరియు అధిక దిగివండి పొందవచ్చునని రైతులకు వివరించారు. రైతులందరూ కూడా సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస , వ్యవసాయ విస్తీర్ణ అధికారి తేజ , పాతర్లపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కారేపల్లి హెడ్ కానిస్టేబుల్ మృతి నివాళ్లు అర్పించిన ఎస్సై

**కారేపల్లి, మహా :** కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ ఇస్లావత్ శివ(59) గురువారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ గురైన శివ ను హైదరాబాద్ హస్పిటల్‌కు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.



మృత దేహాన్ని కారేపల్లి ఎస్సై బైరు గోపి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు సందర్శించి నివాళ్లు అర్పించారు.

## గ్రామ పరిపాలన అధికారులుగా
# వీఆర్వోల ఆగమనం

**మహా/బూర్గంపాడు:** రెవిన్యూ వ్యవస్థలో అవినీతి వీఆర్వో స్థాయిలోనే భారీగా జరిగిందనే ఆరోపణలతో గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వో అనే పదాన్ని అప్ గ్రేడ్ చేస్తూ జిపిఓగా గ్రామాలలో విధులు నిర్వహించాలని ప్రతి మండలంలోని తాసిల్దార్ కార్యాలయముకు జిపిఓ లను కేటాయించారు. పాత విఆర్ఓ లకు ఒక ఆప్షన్ ఇచ్చారు మరల జిపివోలుగా విధుల్లో చేరాలనుకునే వారు చేరాలని అవకాశం ఇచ్చారు. ఇందులో భాగంగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలను 8 క్లస్టర్లుగా విభజించారు. ఒక్కొక్క క్లస్టర్ పరిధిలో ఒకటి లేక రెండు గ్రామపంచాయతీ లకు వర్తిస్తాయి. గురువారం వరకు తాసిల్దార్ కార్యలయం లో 6 క్లస్టర్లకు గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలు చేపట్టారు. మొరంపల్లి బంజర క్లస్టర్ జిపిఓగా సూర్యకాంతం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం జిపిఓగా బుల్లారావు, బూర్గంపహాడ్ క్లస్టర్ జిపిఓగా దీపిక, సోంపల్లి క్లస్టర్ జిపిఓగా శ్వేత, సారపాక క్లస్టర్ జిపిఓగా ప్రసాద్ ఇరవెండి క్లస్టర్ జీపీఓగా సీత లు బాధ్యతలు చేపట్టారు. ఇంకా కృష్ణ సాగర్ క్లస్టర్ పినపాక పట్టి నగర్ క్లస్టర్ జిపిఓలు విధులలో చేరాల్సి ఉందని తాసిల్దార్ ప్రసాద్ తెలిపారు.కాగా వీరు గతంలో విఆర్ఓలు గా విధులు నిర్వహించారు.

# కొత్త పింఛన్లు మంజూరు చేయాలి



**కారేపల్లి, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, పింఛన్ పైకం పెంచాలని కారేపల్లి మండల డీవైఎఫ్ఐ కమిటీ డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారు ఎందరో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పింఛన్లు పైకం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదన్నారు. అశక్తులైన పేదలకు అసరా గా పింఛన్లు ఉంటాయని వాటిని మంజూరు చేయాలన్నారు. యువత, పేదల సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అదెర్ల నాగార్జున, అదెర్ల నాగరాజు, గజ్జల సంపత్, మిట్ట గనుకుల సాంబ, చినుముల కమలాకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పాతజీవో ప్రకారం అశ్రమ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలి




**కారేపల్లి, మహా :** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డ్కెలీ వేజ్, పార్ట్ ట్కెం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురువారం కు 7వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల వర్కర్స్ యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు బమ్మల అనంతరాములు మాట్లాడుతూ డ్కెలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డ్కెలీ వేజ్ వర్కర్స్ కు రిట్కెర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు నందియా, మాతఅ, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, బాబుసింగ్ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ఇల్లందు డిఎస్పీ చంద్రభాను



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇల్లందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని వినోభా నగర్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 70 ద్విచక్ర వాహనాలను ఆటోలను ఒక కారును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. చట్ట వ్యతిరేక సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల కోసం ఏఐటీయూసీ పోరాట పిలుపు

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మణుగూరు కేసిహెచ్ పి బేస్ వర్క్‌షాప్‌లలో గురువారం కార్మికులతో పిట్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సొంత ఇల్లు పథకం అమలు, పేర్కుపై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు, ట్రాన్స్ఫర్ పాలసీ రద్దు, డిస్మిస్ అయిన వారికి మరో అవకాశం, కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, ఈపి ఆపరేటర్లకు ప్రమోషన్ పాలసీ, మెడికల్ బోర్డు ఏర్పాటు వంటి డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలని కోరారు. అలాగే గత ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాలవాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 19న సింగరేణిలోని అన్ని జిఎం ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు కార్మిక సహోదరులు భేదాభిప్రాయాలు మానుకొని ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మల్లెల రామనరసయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, ఆదరణ సురేందర్, గుంపెన శ్రీనివాసరావు, బంగారు రవికుమార్, దండు విజయ్ కుమార్, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, వలి, బివివి సత్యనారాయణ, లోత్ కార్తీక్, గౌస్ బాష, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఓసి టు గనిలో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కె కుమార్ (36) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి షిఫ్ట్ విధులు ముగించుకొని బయటికి వచ్చిన ఆయన అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో అత్తగారి ఇంటి వద్దనున్న తన భార్య వద్దకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇవి కాలనీ నుండి హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్డుకు వచ్చే క్రమంలో సి టైప్ కాలనీ ఏరియాలోని ఓ చెట్టును ఢీకొని రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్రమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాయాలతో మృతిచెందిన కుమార్ ను పివి కాలనీ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా.. ఏరియా ప్రాతినిధ్య సంఘం నాయకులు గుర్తింపు సంఘం నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, గంటయ్య, వై రాంగోపాల్, ఎస్ఓ టు జిఎం శ్రీనివాసాచారి, అధికారులు, తోటి కార్మికులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం సహించేదే లేదు

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**మణుగూరు, మహా :** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా సి-టైప్ కాలనీలోని ఇల్లందు క్లబ్‌లో గురువారం మండల, సర్కిల్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొత్తం 32 విభాగాల అధికారులు ఈ సమావేశంలో పాల్గొని తమ ప్రగతి నివేదికలు సమర్పించారు. ప్రతి శాఖ పనితీరును విశ్లేషించిన ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. గురుకుల పాఠశాలలు, జిల్లా పరిషత్తు హైస్కూల్స్, జూనియర్ కాలేజీలలో ఉత్తీర్ణ శాతాన్ని మెరుగుపరచాలని సూచించిన ఎమ్మెల్యే పాయం సాంబయ్యగూడెం, రామానుజవరం ఉన్నత పాఠశాలల్లో ఫలితాలు తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసి ఈసారి 100% ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యప్రకాశ్‌ను ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుతో సన్మానించారు. అలాగే పగిడేరు, రామానుజవరం బ్రిడ్జిల పనులు ఆలస్యం కావడంపై ఇరిగేషన్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి పనులను వేగవంతం చేయాలని హెచ్చరించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్షించిన ఆయన బూర్గంపాడు - పినపాక రహదారిలో గుంటలు పూడ్చాలని ఆదేశించారు. మణుగూరు జూనియర్ కాలేజీ - కూనవరం గేట్ రహదారి పనులు నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్ చేసి కొత్త కాంట్రాక్టర్‌తో పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులు రైతులకు సబ్సిడీ పథకాలు, కొత్త కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ శాఖల అధికారులు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో మిగిలిన గ్యాప్‌లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పట్టణాలలో నెమ్మదిగా సాగుతున్న పనులను వేగవంతం చేయాలని, దసరా, బతుకమ్మ పండుగల దృష్ట్యా గ్రామాలు, పట్టణాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలోని 86 సెంటర్లలో 45 సెంటర్లు ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్నందున సొంత భవన నిర్మాణాలకు స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పిల్లల పోషణ అభియాన్లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. ఐకెపి విభాగం ఆధ్వర్యంలో కొత్త మహిళా గ్రూపులను ఏర్పరచి, ఉన్న సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంచి పనితీరు కనబరిచిన అధికారులను అభినందించిన ఎమ్మెల్యే అలసత్వం చూపుతున్న అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు జవాబుదారీతనం పెంపొందేలా, ప్రభుత్వ పనితీరు వేగవంతం అయ్యేలా ప్రతి శాఖ పారదర్శకంగా పనిచేయాలన్నారు. సమీక్ష కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్లూరి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి స్వర్ణలత లినియర్, డీడబ్ల్యూఓ అధికారులు, తహసిల్దార్ అద్దంకి నరేష్, వ్యవసాయ శాఖ ఏడీ తాతారావు, అటవీ, ఎక్సైజ్, ఎలక్ట్రిసిటీ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వేతనాలు తగ్గించి మా నోళ్ళు కొట్టొద్దు



**మణుగూరు, మహా :** వేతనాలు తగ్గించి మా నోటి కాడ బువ్వ గుంజుకోవద్దని. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు జీతాలు తగ్గిస్తారా..? అంటూ గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ కాలంలో వచ్చిన జీవోలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ జీతాలు కోత పెట్టడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో జేఏసీ నాయకులు వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. గిరిజన హాస్టల్ వర్కర్ల ఆందోళన సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన కార్మికుల జీతాలు తగ్గించే జీవో 64, క్యాటరింగ్ జీవో 527లను రద్దు చేయించే దిశగా ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ జీతాలను విడుదల చేయించేందుకు కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు హీరాలాల్, చందా జలంధర్, కౌసల్య, పండా మంగమ్మ కుమారి, రామచంద్రయ్య, జీవా, లక్ష్మి, ముసలయ్య, పాపయ్య, శ్రీరాములు, స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం మణుగూరు సీనియర్ నాయకుడు నెల్లూరు నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, వ్యవసాయ సంఘం నాయకుడు నారపునాగేశ్వరరావు సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

# ఆ బచ్చాగాడితో చేసిన స్నేహం మరిచావా



**ఖమ్మం, మహా:** కేటీఆర్ బచ్చాగాడని ట్విట్టర్ టిల్లు అంటూ మంత్రి పొంగులేటి చేసిన విమర్శలపై రాజ్యసభ సభ్యులు వద్దిరాజు గట్టి కౌంటర్ ఇచ్చారు ఆ బచ్చాగాడితో స్నేహం చేసిన విషయం మరిచావా అంటూ ఫైర్ అయ్యారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉద్దేశించి బచ్చాగాడు అని చేసిన వ్యాఖ్యలను ఎంపీ రవిచంద్ర ఖండించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు పొంగులేటి అదే బచ్చగాడితో స్నేహం చేసిన విషయం మరిచారా..? అని ప్రశ్నించారు. ఆ బచ్చా గాడే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించాడనే విషయం గుర్తెరగాలని అని అన్నారు. కేటీఆర్ పై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు భవిష్యత్లో ప్రజలే సమాధానం చెప్తారని ఎంపీ రవిచంద్ర అన్నారు.దుర్గామాత ఆశీస్సులు ఖమ్మం జిల్లా ప్రజలందరిపై ఉండాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపుతో జిల్లాలో కరువు కాటకాలు లేకుండా, పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని వేడుకున్నారు. గురువారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్లు తోట రామారావు, తోట గోవిందమ్మల ఆధ్వర్యంలో నెలకొల్పిన దసరా అమ్మవారి విగ్రహం వద్ద ఆగమన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రను ఆయన అభిమానులు భారీ బాణాసంచా, డప్పుల మోత మధ్య స్వాగతించారు. ఈ సందర్భంగా తోట రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రవిచంద్ర మాట్లాడారు. హైదరాబాద్ నగరానికే పరిమితం అయ్యే ఆగమన వేడుకలు ఖమ్మం లో కూడా నిర్వహించడం అభినందనీయం అన్నారు. తొమ్మిది రోజులపాటు ఇక్కడ జరిగే పూజా వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం తోట బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలను సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆకుల గాంధీ, తోట రమేష్, తోట లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్.. నువ్వొక బచ్చాగాడివి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్**



**పాలేరు, మహా:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'పాలేరులో నా గెలుపును ఆపడానికి మీ నాయన మూడు సార్లు ముక్కు నేలకు రాసిన.. ఆపలేకపోయాడు. నియోజకవర్గానికి వచ్చి ఏం చేయలేకపోయాడు. ఆయన వల్లే కాలేదు.. నీ వల్ల అవుద్దా.. నువ్వు ఒక బచ్చాగాడివి' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌పై విరుచుకపడ్డారు. నేటి పేదోడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెస్తుంటే.. కొంతమంది విషం కక్కుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పాముకు కోరల్లో విషం ఉంటే, కొందరి నాయకులకు ఒళ్ళంతా విషం ఉంటుందని విమర్శించారు. ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్డులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేదిక మీద నుంచి నాటి ప్రబుద్ధులను అడుగుతున్న.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని ఆయన ప్రశ్నించారు. పెదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు ఈ పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. వారి సోదరి, బిడ్డ సమస్యను సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.







## కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తాం..

మూడున్నర సంవత్సరాల తర్వాత జరిగే ఎన్నికల గురించి ట్విట్టర్ టిల్లు మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 'మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విజన్ గురించి నేను మాట్లాడను.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచి చూపించు' అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తామని మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కేటీఆర్ ఇండియాలో ఉంటారో.. బ్యాగ్ సర్దుకుని విదేశాలకు వెళ్తారో చూడాలని ఎద్దేవా చేశారు. జూబ్లిహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు కేటీఆర్ అంటూ.. విమర్శించారు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బి ఫామ్ తీసుకోలేదని పేర్కొన్నారు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసిన ఏమి చేయలేక పోయారని, నువ్వెంత బచ్చా గాడివి అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదన్నారు. ఇచ్చిన మాట కోసం నిలబడి, నెరవేర్చే పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరని ఉద్ఘాటించారు. తల కిందులగా తపస్సు చేసిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అవే సీట్లు వస్తాయని మంత్రి పొంగులేటి ధ్వజమెత్తారు.